# ముగిసిన క్రాస్‌కంట్రీ టోర్నీ

గెలుపొందిన క్రీడాకారులతో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డి, డిసెంబర్ 23 : జిల్లా కేంద్రంలో నిర్వహించిన 9వ రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు శనివారం ముగిశాయి. పట్టణంలోని కళాభారతిలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించగా.. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. క్రాస్‌కంట్రీ టోర్నీలో 33 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొనగా.. జాతీయ స్థాయి పోటీలకు కామారెడ్డి జిల్లాకు చెందిన అనిల్‌కుమార్, ఈశ్వర్, అర్చన ఎంపికయ్యారు. జనవరి 15 తర్వాత బిహార్‌లోని గయాలో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ నుంచి పాల్గొననున్నారు. క్రాస్‌కంట్రీ టోర్నీ విజేతలకు ఎమ్మెల్యే ధ్రువపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఉదయం నిర్వహించిన రన్నింగ్ పోటీలను కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ సింధూశర్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇందూప్రియ, తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి, ట్రెజరర్ రాజేశ్, రాష్ట్ర పరిశీలకుడు శ్రీమాన్ నారాయణ, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ అనిల్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దైవకార్యంలో పాల్గొనడం అదృష్టం

అయ్యప్పస్వామి విగ్రహానికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పక్కన డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, సతీమణి పుష్ప

బాన్సువాడ టౌన్, డిసెంబర్ 23 : దైవకార్యం ఏదైనా అందులో పాల్గొనే అవకాశం రావడం అదృష్టమని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడలోని ఎమ్మెల్యే పోచారం స్వగృహం లో శనివారం మహాపడిపూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. స్వామి వారికి పంచామృత అభిషేకాలు, పడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కుటుంబం తరపున అయ్యప్ప పడిపూజా, మాలధారణ, భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం తన కుటుంబ సభ్యులకు దొరికిన గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, పుష్పమ్మ దంపతులు, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, సతీమని సోనిరెడ్డి, పోచారం కూతురు అరుణా, అల్లుడు వెంకట్‌రాంరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ఎజాస్, దొడ్ల వెంకట్‌రాంరెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీధర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, మాలధారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే పోచారం దంపతుల ప్రత్యేక పూజలు**

నస్రుల్లాబాద్, డిసెంబర్ 23ః బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, సతీమణి పుష్ప ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనంతో శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో పోచారం శంభు రెడ్డి, ప్రేమల తదితరులు పాల్గొన్నారు.

**ప్రైవేట్ దవాఖానను ప్రారంభించిన ఎమ్మెల్యే**

బాన్సువాడ, డిసెంబర్ 23 : బాన్సువాడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ ప్రైవేట్ దవాఖానను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దవాఖానలో పూజలు నిర్వహించారు. దవాఖాన యాజమాన్యం వైద్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

పనులను ప్రారంభిస్తున్న బుడ్మి సొసైటీ అధ్యక్షుడు గంగారాం

బాన్సువాడ రూరల్, డిసెంబర్ 23 : బాన్సువాడ మండలం తాడ్కోల్‌లోని ఒకటో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుడ్మి సొసైటీ అధ్యక్షుడు గంగుల గంగారాం, సర్పంచు రాజమణి స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. జడ్పీ నిధుల నుంచి మంజూరైన రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఎంపీటీసీ ఇంద్ర, డీసీసీబీ డైరెక్టర్ భూషణ్‌రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు జనార్దన్‌గౌడ్, అంజలి, దుర్గవ్వ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆట వస్తువులు అందజేత

కామారెడ్డి, డిసెంబర్ 23 : జిల్లా కేంద్రంలోని ఎన్‌జీవోస్ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో శనివారం రోటరీ క్లబ్ సభ్యులు విద్యార్థులకు ఆట వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పోలబోయిన సత్యం మాట్లాడుతూ.. విద్యార్థులు ఆటలతో మానసికోల్లాసాన్ని పొందుతారని అన్నారు. పిల్లలు చదువుతోపాటు ఆటల పోటీల్లో పాల్గొని తెలిపారు. బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఏర్పాటుకు కృషి చేసిన డీఎల్ ఎన్ శర్మ, క్లబ్ కార్యదర్శి రాజనర్సింహారెడ్డి, సభ్యులు శ్రీశైలం, ధనుంజయ, శంకర్, నాగభూషణం, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## పిచ్చిమొక్కలు, ముళ్ల పొదల తొలగింపు

మాడల్ స్కూల్ భవనం చుట్టూ పెరిగిన పొదలను తొలగిస్తున్న కూలీలు

బాన్సువాడ రూరల్, డిసెంబర్ 23 : కొత్తాబాదిలోని మాడల్ స్కూల్ భవనం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను శనివారం తొలగించారు. ఈ నెల 22వ తేదీన 'పొదలు తొలగించండి సారూ'.. అనే శీర్షికతో 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జిల్లా విద్యాధికారి పొదలను తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలనే ఆదేశాల మేరకు శనివారం పాఠశాల భవనం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించారు. పేపర్‌లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ రైతుకు సన్మానం

నస్రుల్లాబాద్, డిసెంబర్ 23 : జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉత్తమ రైతు పెండ్యాల సాయిలును లయన్స్ ప్రతినిధులు సన్మానించారు. మండల కేంద్రానికి చెందిన రైతు సాయిలు వ్యవసాయ పంటల దిగుబడిలో అత్యుత్త ప్రతిభ కనబరుస్తూ యువ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని లయన్స్ ప్రతినిధులు కొనియాడారు. క్లబ్ ప్రతినిధులు విఠల్, సంతోష్, పోశెట్టి, శ్రీకాంత్, నారాయణ ఉన్నారు.

## ఒకరిపై కత్తితో దాడి

సిరికొండ, డిసెంబర్ 23 : మండలంలోని చిన్నవాల్గోట్‌లో పిట్ల రాములుపై గుర్తుతెలియని వ్యక్తి శుక్రవారం రాత్రి కత్తితో దాడిచేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని పోసానిపేట్‌కు చెందిన పిట్ల రాములు చిన్నవాల్గోట్‌కు వచ్చి బర్రెలు మేపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం బర్రెలను మేపడం మాని, కూలి పనికి వెళ్తున్నాడు. పిట్ల రాములు శుక్రవారం రాత్రి సిరికొండకు వచ్చి చిన్నవాల్గోట్‌కు వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తి గొంతుకోసి పరారైనట్లు తెలిపారు. స్థానికులు ఆయనను జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదా తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

- ఉత్తర ద్వారం గుండా భక్తులకు స్వామి దర్శనం
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, డిసెంబర్ 23 : ముక్కోటి ఏకాదశి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శనివారం తెల్లవారు జాము నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పంచముఖి హనుమాన్ కాలనీలోని పంచముఖి ఆలయంలో ఉన్న వేంకటేశ్వరస్వామికి, గోపాల్ స్వామి రోడ్‌లోని వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శనం చేసుకున్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకరమణారెడ్డి గోపాల్ స్వామి, పంచముఖి ఆలయాన్ని దర్శించుకొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. బీబీపేట్, మాచారెడ్డి, భిక్కనూరు, బాన్సువాడ, పిట్లంతోపాటు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాల్లో ఉదయం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పిట్లంలోని వేంకటేశ్వర ఆలయంలో స్వామివారిని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు, మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే దర్శించుకున్నారు.

కామారెడ్డిలోని గోపాలస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

బాన్సువాడ, కామారెడ్డిలోని ఆలయాల్లో పూజలు చేస్తున్న భక్తులు

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

## శ్రీకృష్ణ మందిరంలో వైభవంగా గీతా, దత్త జయంతి వేడుకలు

శ్రీకృష్ణ మందిరంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

భగవద్గీత పోటీలో విజేతకు బహుమతిని అందజేస్తున్న బాబా

సదాశివనగర్, డిసెంబర్ 23: మండలంలోని లింగంపల్లిలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో గీతా, దత్త జయంతి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ పీఠాధిపతి మచాలే బాబా, కన్హేరాజ్‌బాబా, శ్రీకృష్ణదాస్ బాబా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో ఉదయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగాయి. మహారాష్ట్ర నుంచి వచ్చిన బాబాలు, డాక్టర్ రాంసింగ్, అప్పాల ప్రసాద్ తదితరులు గీతా ప్రవచనలు బోధించారు. సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత సంయోజకులు అప్పాల ప్రసాద్, తుమ్మ రాంచందర్, జిల్లా అధ్యక్షుడు అమృత రాజేందర్ ఆధ్వర్యంలో గీతా శ్లోకాల పఠన పోటీలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన భజన పోటీల్లో 15 భజన మండళ్లు పాల్గొన్నాయి. సర్పంచ్ గుండెల్లి సాయిలు, ఉప సర్పంచ్ దామోదర్ రావు, జడ్పీ మాజీ చైర్మన్ పోతంగల్ కిషన్ రావు, మాజీ సర్పంచ్ పెద్ద బీర చందర్ రావు, మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శ్రావ్యరెడ్డికి సన్మానం

కామారెడ్డి, డిసెంబర్ 23 : జాతీయ స్థాయి హాకీ పోటీలకు జిల్లా కేంద్రానికి చెందిన శ్రావ్య రెడ్డి ఎంపికైన సందర్భంగా శనివారం ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పవన్ స్టూడియో సంతోష్‌రెడ్డి కుమార్తె శ్రావ్య రెడ్డి ఈ నెల 17, 18, 19వ తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తిలో ఉన్న బాలకృష్ణయ్య స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. జనవరి 5, 6, 7, 8వ తేదీల్లో కర్ణాటకలోని మడికేర్‌లో నిర్వహించే నేషనల్ మీట్‌కు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ టౌన్ అండ్ మండల సభ్యులు రమాకాంత్, శ్రీనివాస్, సాయిప్రభు, సంగమేశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రావ్యరెడ్డిని సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

# అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం

ఎల్లారెడ్డి మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

క్రిస్టియన్లకు క్రిస్మస్ గిఫ్ట్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

- ఎల్లారెడ్డి మండల సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు
- క్రిస్టియన్లకు బహుమతుల పంపిణీ

ఎల్లారెడ్డి, డిసెంబర్ 23: అధికార, ప్రతిపక్ష పార్టీ అనే తేడాలే కుండా అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేద్దామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అన్నారు. ఎల్లారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కర్రె మాధవి అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల పరిషత్ భవనం శిథిలావస్థకు చేరుకున్నదని, కొత్త భవనాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పలువురు అధికారులు, ఎంపీపీ మాధవి తదితరులు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. సమావేశంలో ఆర్డీవో మన్నె ప్రభాకర్, జడ్పీటీసీ ఊషాగౌడ్, ఎంపీడీవో రాణి, ఎంపీవో ప్రకాశ్, పలు శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డిలో క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి కృషి..

ఎల్లారెడ్డి రూరల్, డిసెంబర్ 23: ఎల్లారెడ్డిలో త్వరలో క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్‌మోహన్ హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డి పట్టణంలోని వీకేవీ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని సూచించారు. క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. పండుగ సందర్భంగా క్రిస్మస్ బహుమతులను ఆయన క్రిస్టియన్లకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో మన్నె ప్రభాకర్, పాస్టర్లు, క్రిస్టియన్లు పాల్గొన్నారు.

### ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి..

ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి.. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌ల కోసం ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసేలా కృషి చేయాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావును ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బట్టు విఠల్ కోరారు. ఎల్లారెడ్డిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ముదిరాజ్ మహాసభ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు.. జీవో నంబర్ 15ను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు బాలయ్య, రమేశ్, సాయికుమార్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## హాస్టల్ విద్యార్థుల ఇంటి బాట

పెద్ద కొడప్‌గల్, డిసెంబర్ 23: వరుసగా సెలవులు రావడంతో హాస్టల్ విద్యార్థులు ఇంటిదారి పట్టారు. ఆదివారంతోపాటు క్రిస్మస్ పండుగకు ప్రభుత్వం రెండు రోజులు సెలవులను ప్రకటించింది. దీంతో పెద్దకొడప్‌గల్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలు తమ తల్లిదండ్రులతో కలిసి ఇంటికి బయల్దేరారు. పాఠశాల, బస్టాండ్ ప్రాంతంలో సందడి నెలకొన్నది.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

నిజాంసాగర్, డిసెంబర్ 23: మండలంలోని ఆరేపల్లి, పెద్ద ఆరేపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో సీఆర్‌పీ వరలక్ష్మి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ముగ్గురు బడిబయటి పిల్లలతోపాటు బడికి సరిగా హాజరు కాని ఇద్దరు పిల్లలను గుర్తించారు. బడీడు పిల్లలను పాఠశాలకు పంపించాలని చిన్నారుల తల్లిదండ్రులకు ఆమె కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

నిజాంసాగర్, డిసెంబర్ 23: మహ్మద్‌నగర్ మండలంలోని నర్వ ప్రాథమికోన్నత, హసన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాంచందర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చే శారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, రికార్డులను సక్రమంగా ఉంచాల ని, మధ్యాహ్న భోజనా న్ని మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు శ్రీధర్‌జోషి, సుజాత, సతీశ్‌రెడ్డి ఉన్నారు..

## ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలి

**జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు**

బిచ్కుంద, డిసెంబర్ 23: ప్రతిఒక్కరూ మంచి మార్గంలో నడవాలని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు అన్నారు. బిచ్కుందలో శనివారం అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్టియన్లకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని మతాల వారు పండుగలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో సాయాగౌడ్, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో ఆనంద్, నాయకులు మల్లికార్జునప్ప, విఠల్‌రెడ్డి, గంగాధర్, పాషా, నూకల రాజు, నౌష నాయక్, పాస్టర్లు శైలేష్, అమృత్‌రాజ్, బస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

## 'కౌన్సిలర్‌పై చర్యలు తీసుకోవాలి'

కామారెడ్డి, డిసెంబర్ 23 : జిల్లా కేంద్రంలోని 22వ వార్డు కౌన్సిలర్ డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద కరెంట్ మీటర్ కోసం 1000 రూపాయల చొప్పున వంద మంది లబ్ధిదారుల నుంచి అక్రమంగా డబ్బులు తీసుకొని ఎలాంటి రిసిప్ట్ ఇవ్వకుండా వ్యవహరిస్తున్నాడని శనివారం బాధితులు ఆరోపించారు.

వార్డు కౌన్సిలర్ ఒక్కడే నియంతలా అధికారులను పిలవకుండా కాలనీవాసులను డబ్బులు ఇవ్వాలని లేకుంటే ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్‌ను తీసుకుంటామని అంటున్నాడని కాలనీ వాసులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కౌన్సిలర్‌పై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## బడి బయటి బాలుడి గుర్తింపు

మాచారెడ్డి, డిసెంబర్ 23 : మండలంలోని ఆయా గ్రామాల్లో బడిబయట విద్యార్థుల సర్వే కొనసాగుతోంది. ఈ సందర్భంగా శనివారం అంకిరెడ్డిపల్లి తండాలో సీఆర్పీ దేవసంజీవ్ సర్వే నిర్వహించగా బడి బయట విద్యార్థి భూక్య సురేశ్‌ను గుర్తించినట్లు తెలిపారు. ఆరోతరగతి చదువుతూ మధ్యలో మానేశాడు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

**మహిళాసంఘాలు**

## ఆర్థికాభివృద్ధి సాధించాలి

రాజంపేట్, డిసెంబర్ 23: మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధించాలని డీపీఎం సురేశ్ సూచించారు. మండల కేంద్రం లో రాజంపేట మండల మహిళా సమాఖ్య సమావేశం అధ్యక్షురాలు సుతారి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, రుణాల రికవరీ, కొత్త రుణా ల మంజూరు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డీపీఎం మాట్లాడుతూ.. బ్యాంకు రుణాలు 2022-23 సంవత్సరానికి లక్ష్యం రూ. 21. 78 కోట్లు ఉండగా ఇప్పటి వరకు రూ.16 కోట్ల 27 లక్షలు 245 సంఘాలకు అందించినట్లు తెలిపారు. అన్ని సంఘాలు ఆరోగ్యంపైకూడా శ్రద్ధ వహించాలని సూచించారు. సమావేశంలో ప్రత్యేక పర్యవేక్షకురాలు, జిల్లా సమాఖ్య కార్యదర్శి శోభ, డీఎంజీ రాము, సీసీలు శ్రీనివాస్, సాయిలు, రమేశ్, బాగయ్య, స్వామి, అకౌంటెంట్ ప్రశాంతి పాల్గొన్నారు.